క్లుప్తంగా

మండుటెండలో పింఛన్ పాట్లు



మొగల్తూరులోని ఎస్‌బీఐ వద్ద సొమ్ము తీసుకునేందుకు వచ్చిన పింఛన్‌దారులు

నరసాపురం రూరల్: ప్రభుత్వ ఈ నెల పింఛన్లను బ్యాంకు అకౌంట్స్‌లో వేయడంతో పింఛన్‌దారులు ఇబ్బందిపడుతున్నారు. గురువారం చాలా బ్యాంకుల్లో పింఛన్‌దారులు అవస్థలు పడుతూ పింఛన్ సొమ్మును విత్ డ్రా చేసుకున్నారు. సజావుగా సాగే వ్యవస్థను కుట్రలతో ప్రతిపక్షాలు తీయించేసి వృద్ధులను ఇబ్బందిపడుతున్నారని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమష్టిగా పని చేయాలి



ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్

నరసాపురం: అధికారులు, సిబ్బంది సమష్టిగా పని చేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా ముగించాలని నరసాపురం ఆర్డీఓ ఎం.అచ్యుత్ అంబరీష్ సూచించారు. గురువారం వైఎస్ కళాశాలలో ఎన్నికల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కం రిసెప్షన్ సెంటర్ నుంచి పోలింగ్ సామగ్రిని తీసుకున్నప్పుడు పూర్తిగా తనిఖీ చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ సామగ్రి తీసుకున్న తరువాత అక్కడి నుంచి నేరుగా రూట్ బస్సుల్లో పోలింగ్ స్టేషన్స్‌కు తరలివెళ్లాలని చెప్పారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



ఎంబెరుమానార్ స్వామివారికి అగ్రహారోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: గత నెల 22న ప్రారంభమైన ఆదికేశవ ఎంబేరు మనార్ స్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా అలంకార తిరుమంజనం, ద్వాదశ ఆరాధన, శ్రీపుష్ప యాగం, అగ్రహారోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం చేశారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ ట్రస్టీలు పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకట కృష్ణారావు, కార్యనిర్వాహణాధికారి చాగంటి సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తిరు నక్షత్ర ఉత్సవాలు

శుక్రవారం నుంచి 14 వరకు తిరునక్షత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈఓ సురేష్‌నాయుడు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ అలంకార తిరుమంజనం, ప్రసాద వినియోగం, తిరువీధి ఉత్సవాలు నిర్వహించడంతోపాటు ప్రతిరోజూ వాహన సేవ ఉంటుందన్నారు. 11న రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వేసవిలో ఇబ్బందులు లేకుండా తాగునీరు

మొగల్తూరు : వేసవిలో ప్రతి ఒక్కరికీ తాగునీరందించేందుకు కృషి చేస్తున్నామని మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరులోని భారీ మంచినీటి చెరువు ద్వారా మొగల్తూరు, శేరేపాలెం, రామన్నపాలెం గ్రామాలకు తాగునీరందిస్తున్నామన్నారు. దీంతో ప్రధాన కాలువలు కట్టేసే ముందుగా మంచినీటి చెరువును నింపేందుకు కృషి చేస్తున్నామన్నారు. చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం 12 అడుగులు కాగా ఇప్పటి వరకు 10 అడుగులు నింపామన్నారు. చెరువును నింపేందుకు ప్రధాన కాలువ వద్ద పంప్ హౌస్‌ను ఏర్పాటు చేశామని, చెరువు వద్ద మరో ఆరు ఇంజిన్‌లు ఏర్పాటు చేశామన్నారు. కాలువ వద్ద ఏర్పాటు చేసిన పంప్ హౌస్ నుంచి పైప్‌ల ద్వారా మంచినీటి చెరువు వద్దకు అక్కడ నుండి ఇంజిన్‌లు ద్వారా చెరువులోకి నీటిని తోడేలా ఏర్పాటు చేశామన్నారు. రానున్న వేసవిలో ప్రతి ఒక్కరికీ ప్రతీ రోజు తాగునీరందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.



4.80 కోట్లతో నిర్మించిన నరసాపురం బస్ స్టేషన్



రూ.13 కోట్లతో రుస్తుంబాదలో నిర్మించిన ఏరియా ప్రభుత్వాసుపత్రి

అభివృద్ధి పరుగులు

- **పూర్తిగా మారిన నరసాపురం నియోజకవర్గ స్వరూపం**
- **ఐదేళ్లల్లో రూ.455.43 కోట్లు అభివృద్ధి పనుల పూర్తి**
- **వివిధ దశల్లో రూ.3,200 కోట్ల విలువైన ప్రాజెక్టులు**



కాటన్ పార్కులో ఐ లవ్ నర్సాపూర్ బోర్డు



రూ.3 కోట్లతో 14వ వార్డులో నిర్మించిన హిందూ శ్మశానవాటిక



రూ 2.02 కోట్లతో కొత్తగా కట్టిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్



మొగల్తూరులో రూ.50 లక్షలతో అభివృద్ధి చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నరసాపురం: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నరసాపురం స్వరూపం పూర్తిగా మారిపోయింది. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ప్రభుత్వం నుంచి వందల కోట్లు నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు తెచ్చుకోగలిగారు. దీంతో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా అభివృద్ధి పనులు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. గడిచిన ఐదేళ్లల్లో నియోజకవర్గంలో రూ.455.43 కోట్లు అభివృద్ధి పనులు జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రికి కార్పొరేట్ హంగులు వచ్చాయి. ఏళ్ల తరబడి నిరాదరణకు గురైన బస్టాండ్ కొత్తరూపు సంతరించుకుంది. కాటన్‌పార్కు సర్వాంగ సుందరంగా మారింది. మహాప్రస్థానం హిందూ శ్మశానవాటిక కొత్తరూపు సంతరించుకుంది.

పూర్తయిన అభివృద్ధి పనులు ఇలా

- రూ.3 కోట్లతో 14వ వార్డులో హిందూ శ్మశానవాటికను మహాప్రస్థానంగా సకల సౌకర్యాలతో అభివృద్ధి చేశారు.
- నిరుపయోగంగా ఉన్న పాత మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను పడగొట్టి దాని స్థానంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్లు చేసుకోవాడానికి వీలుగా రూ. 4 కోట్లతో ఓపెన్ ఆడిటోరియం నిర్మించారు.
- రైల్వే స్టేషన్‌రోడ్డులో ఉన్న కాటన్‌పార్కును రూ 1.38 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.
- రూ.27 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరించారు.
- రూ.13 కోట్లతో రుస్తుంబాధలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. వైద్యుల పోస్టులు కూడా పూర్తిస్థాయిలో భర్తీ చేశారు.
- రూ.4.80 కోట్లతో బస్టాండ్‌ను కార్పొరేట్ స్థాయిలో ఆధునికీకరించారు.
- బ్రిటీష్ కాలం నుంచి సమస్యగా ఉన్న కొత్తపట్నం జమిందారీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. సుమారు 5000 ఎకరాల భూములపై తరతరాలుగా సాగులో ఉన్న రైతులకు అందించారు.
- దర్బరేవు కంపెనీ భూముల సమస్యకు పరిష్కారం చూపారు. బ్రిటీష్‌కాలం నుంచి ఉన్న ఈ సమస్యకు కూడా శాశ్వత పరిష్కరించి, రూ.100 నామమాత్రపు రుసుముతో 1760 మంది హక్కుదారులైన రైతులకు సదురు భూములు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు.
- రూ.35 కోట్లతో కోతకు గురైన ఏటిగట్ల అభివృద్ధి పనులు, స్లూయిజ్‌ల నిర్మాణాలు చేశారు.



మత్స్య విశ్వ విద్యాలయం నమూనా చిత్రం

వివిధ దశల్లో ఉన్న పెద్ద ప్రాజెక్టులు

- రూ.490 కోట్లతో ఉభయగోదావరి జిల్లా వాసుల చిరకాల కోరికైన వశిష్ట వారధి నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే వంతెన నిర్మాణానికి భూసేకరణ పూర్తయ్యింది, పనులు టెండర్ దశకు వచ్చాయి
- రూ.429.43 కోట్లతో వేములదీవి వద్ద హార్బర్, కార్గో పోర్ట్ నిర్మిస్తున్నారు. పనులు దక్కించుకున్న విశ్వసముద్ర సంస్థ పనులు మొదలు పెట్టింది.
- రూ.1400 కోట్లతో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. విజ్జేశ్వరం నుంచి నరసాపురం వరకూ పైప్ లైన్స్ ద్వారా గోదావరి నీటిని తాగునీటి అవసరాలు తీర్చడం కోసం తరలించే బృహత్తర ప్రాజెక్ట్ పనులు ప్రారంభమయ్యాయి.
- రూ.332 కోట్లతో సరపల్లిలో ఫిషరీస్ యూనివర్సిటీ, నాలెడ్జ్ పార్కు నిర్మిస్తున్నారు. లక్ష్మణేశ్వరంలో తాత్కాలిక భవనంలో ఈ విద్యాసంవత్సరం నుంచి ఫిషరీస్ కోర్సుల తరగతులు ప్రారంభయ్యాయి. ప్రస్తుతం దేశంలో తమిళనాడు, కేరళలో మాత్రమే ఫిషరీస్ యూనివర్సిటీ ఉన్నాయి. దేశంలో మూడోదిగా మన రాష్ట్రంలో మొదటిదిగా నరసాపురంలో ఫిషరీస్ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది.



రూ.2.50 కోట్లతో నిర్మించిన మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం

- రూ.133 కోట్లతో రుస్తుంబాధలో 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నారు. ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయి.
- రూ. 81.81 కోట్లతో మున్సిపల్ వాటర్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ పనులకు టెండర్లు పూర్తయ్యాయి, పనులు ప్రారంభం కానున్నాయి.
- రూ.220 కోట్లతో మున్సిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మిస్తున్నారు. మొదటి దశలో రూ.87 కోట్లతో పనులకు టెండర్లు పూర్తయ్యాయి.
- రూ.180.50 కోట్లతో మొళ్లపర్రు, ఉప్పుటేరుపై రెగ్యులేటర్, బ్రిడ్జి, లాకు నిర్మాణం. ఈ పనులు ప్రాథమిక సర్వే దశలో ఉన్నాయి.



నరసాపురం మంగళగుంటపాలెంలో జగనన్న లే అవుట్

సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

మొగల్తూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం నరసాపురంలో నిర్వహించనున్న ఎన్నికల ప్రచార సభకు హాజరుకానున్నారు. దీనిలో భాగంగా మండలంలోని 17 గ్రామాలల్లోను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారధులు ఇంటింటకు తిరుగుతూ శుక్రవారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్న ప్రచార సభను విజయవంతం చేయాలని గ్రామస్తులను కోరుతున్నారు. గురువారం ముత్యాలపల్లి పంచాయతీ చింతరేవులో రాష్ట్ర వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు, పార్టీ నాయకుడు రేవు రాంబాబు, బర్రి సామేరు తదితరులు పర్యటించి నరసాపురంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభకు తరలిరావాలని కోరారు. పేరుపాలెం సౌత్ పంచాయతీ మోళ్ళపర్రులో మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు, మొగల్తూరులో పార్టీ అధ్యక్షుడు కుక్కల కృష్ణమోహన్ తదితరులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల సభను విజయవంతం చేయాలని గ్రామస్తులను కోరారు.



చింతరేవులో గ్రామస్తులకు ప్రచార పత్రాలను అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీఎం సభను సక్సెస్ చేయండి

నరసాపురం రూరల్ : ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల శాఖ యువజన విభాగం అధ్యక్షుడు చినిమిల్లి చందు పిలుపు నిచ్చారు. శుక్రవారం నరసాపురం స్టీమర్ రోడ్డులో ఏర్పాటు చేసిన సిద్ధం సభకు పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని అన్ని గ్రామాలు పర్యటించి సభ విజయవంతం కోసం ఆయన చర్యలు తీసుకున్నామన్నారు.

ఇంటింటా జోరుగా ప్రచారం



పేరుపాలెం సౌత్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వీవర్స్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ యర్రా శ్రీను

మొగల్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధిని ఓటెయ్యాలని వైఎస్సార్ సీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోడెల్లి వెంకట్రావు ఓటర్లను కోరారు. గురువారం పేరుపాలెం సౌత్ పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోతుల రమేష కారుమంచి జీవరత్నం, కారుమించి కృపాల చెన్ను చెన్నమరాయుడు, శామ్యూల్ రాజు, ప్రియకుమార్ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే గతంలో ఇచ్చే పథకాలు అన్నీ అందుతాయని కౌన్సిలర్ యర్రా శ్రీను అన్నారు. గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి 25వ వార్డు వీవర్స్ కాలనీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిముదునూరి ప్రసాదరాజు గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం - పాలకొల్లు పట్టణం - ప.గో.జిల్లా

భూముల కౌలు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

[illegible] /2024 — తేది: 02.05.2024

[illegible]

క్ర. సం.	సర్వే నెం.	విస్తీర్ణం	భూమి ఉన్న గ్రామము	వేలం జరుగు ప్రదేశము	వేలం జరుగు తేది మరియు సమయము	ధరావత్తు
1	[illegible]	1.12	[illegible]	[illegible]	[illegible]	[illegible]
2	179/3 & [illegible]	1.49	[illegible]	[illegible]	[illegible]	[illegible]
3	[illegible]	06.17	[illegible]	[illegible]	[illegible]	[illegible]
4	[illegible] & 46/4	10.58				10,000/-
5	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
6	146/1, [illegible]	01.48				[illegible]
7	[illegible]	01.22				[illegible]
8	1025	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
9	[illegible]	0.50				[illegible]

పాలకొల్లు — కార్యనిర్వహణాధికారి

తేది.02.05.2024 — సెల్: [illegible]

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు సెంట్రల్/యలమంచిలి: పట్టణంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు నరసాపురం ఏఈ బి సురేష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరసాపురం నుంచి పాలకొల్లు వచ్చే 33 కేవీ లైన్ మరమత్తులు నిమిత్తం ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల చేయనున్నామన్నారు. పట్టణంలోని శ్రీరాంపేట, బీఆర్ఎంవీ హైస్కూల్, వీవర్స్ కాలనీ, బెత్లహంపేట, బస్‌స్టాండ్, బ్యాంకు కాలనీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే కాజ పడమర గ్రామంలోని 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న కారణంగా శుక్రవారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని,. తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు కాజ పడమర, అడవిపాలెం, కొంతేరు, కలగంపూడి, ఏనుగువానిలంక, బాడవ గ్రామాలతోపాటు చించినాడ ఇండస్ట్రియల్ ఫీడర్‌కు విద్యుత్ సరఫరలో అంతరాయం కలుగుతుందని ఆయన వివరించారు.

దాసరి ఫిల్మ్ అవార్డులు అందుకున్న పాలకొల్లు కళాకారులు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు కళాకారులు దాసరి ఫిల్మ్ అవార్డ్సులు అందుకున్నారు. దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి పురస్కరించుకుని సినీ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ బుధవారం రాత్రి హైదరాబాద్ ప్రసాద్ కలర్ ల్యాబ్‌లో దాసరి ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు పట్టణానికి చెందిన కళాకారులు పట్టణ నటీనట సమాఖ్య గౌరవ అధ్యక్షులు వంగా నరసింహరావు, అధ్యక్షులు కత్తుల రామ్మోహన్, పాలకొల్లు కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణలతో పాటు కొంగరాపి వెంకటరమణ, యియ్యపు మావిళ్లయ్య, ఆకుమర్తి బాబూరావు, కొయ్యాని ప్రసాద్, చుంటూరి రంగయ్య నాయుడు, యర్రంశెట్టి వెంకటరత్నం తదితరులు ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నారు.

నేడు కట్టుపాలెంలో అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం

యలమంచిలి: వైఎస్సార్ సీపీకి మద్దతుగా శుక్రవారం కట్టుపాలెం గ్రామంలో అగ్నికుల క్షత్రియుల, మత్స్యకారుల సంఘ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంఘ నాయకులు గత వారం రోజులుగా గ్రామాలలో పర్యటించి సంఘ పెద్దలను కలిసి విషయం వివరించారు. ఈ క్రమంలో గురువారం యలమంచిలి, చించినాడ, ఏనుగువానిలంక, బాడవ గ్రామాలలో పర్యటించారు.



గోదావరి వరదల్లో అయోధ్యలంకలో గ్రామస్తులతో కలిసి పడవపై నిత్యావసర సరకులు తీసుకెళ్తున్న వలంటీర్లు



వరదల్లోనూ ప్రాణాలకు తెగించిన సేవలు చేస్తున్న వలంటీర్



కరో సమయంలో దొంగరావిపాలెంలో కరోనా సోకిన వ్యక్తికి ఆశా వర్కర్లతో కలిసి మందులు అందిస్తున్న వలంటీర్

సేవలకు సలాం



రాజమండ్రి ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందిస్తున్న దొంగరావిపాలెం వలంటీర్



కాకినాడ ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందిస్తున్న పెనుగొండ వలంటీర్



వరద సమయంలో నిత్యావసరాలను వరద నీటిలోనే మోసుకెళ్తున్న వలంటీర్

- వలంటీర్ల సేవలను గుర్తు చేసుకుంటున్న ప్రజలు
- కరోనా కష్టకాలంలో ప్రజలకు సేవలు
- వరదల్లో నిత్యావసరాల అందజేత
- పింఛన్ల పంపిణీలో కీలక పాత్ర

గత ప్రభుత్వ కాలంలో సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే జన్మభూమి కమిటీల చేతులు తడపాల్సి వచ్చేది. వారి ఇంటి చుట్టూ ప్రదిక్షణలు చేయాల్సి వచ్చేది. అవ్వాతాతలకు పింఛన్ అందాలంటే పంచాయతీ ల వద్ద ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వేచి ఉండాల్సి దుస్థితి. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అవ్వా తాతలకు వేకువ జామునే పింఛన్.. పేదలకు సంక్షేమ పథకం అందడానికి పైరవీలు అవసరంలేదు. నేరుగా వలంటీరే అర్హత ప్రామాణికంగా దరఖాస్తు అందించి నేరుగా వారి ఖాతాల్లోకే జమ అయ్యే విధంగా సేవలను అందించారు. నియోజకవర్గ ప్రజలు వరదల వంటి ఆపత్కాలంలోనూ వలంటీర్లు సేవలు పొందారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో వలంటీర్లు పింఛన్ అందించకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేయడంతో వారు సేవలకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ప్రజలు వలంటీర్ల సేవలను గుర్తు చేసుకుంటున్నారు. – పెనుగొండ



పెనుమంట్రలో రాత్రి వేళ ఎండీఎంతో కలిసి రేషన్ అందిస్తున్న వలంటీర్



వరద సమయంలో ప్రజలకు అందించేందుకు కూరలు ప్యాక్ చేస్తున్న వలంటీర్లు

సీఎం జగన్ వల్లే లంక భూముల సమస్య పరిష్కారం

పెనుగొండ: లంక భూముల్లో శాశ్వత భూహక్కు పట్టాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీకే చెందుతుందని, సీఎం జగన్‌తో లంక వాసుల భూముల కష్టాలు తీరాయని మాజీమంత్రి, ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంట మండలంలోని లంక గ్రామాలైన అయోధ్యలంక, మర్రి మూల, రావిలంక, నక్కిళలంక, పుచ్చలలంక, కోడేరు పల్లిపాలెంల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఏటా వరద ముంపునకు గురవుతూ తీవ్ర నష్టానికి గురవుతున్నారరన్నారు. సరైన పట్టాలు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తరుణంలో సీఎం జగన్ ముందడుగు వేసి సమస్యను పరిష్కరించారన్నారు. ఎంత మంది జత కట్టినా కూటమి నాయకుల్లో ఓటమి భయంతో వెన్నులో వణుకుపుడుతుందన్నారు రోజురోజుకు వైఎస్సార్ సీపీపై నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ పెరుగుతున్న ఆదరణతో ఓటమి భయం పట్టుకుందన్నారు. దీంతో దుష్ప్రచారాలకు తెరలేపారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యుడు కంచుస్తంభం ఆదిలక్ష్మీ శ్రీను, కొల్లు ప్రభాకర్, ఏఎంసీ డైరక్టరు మానుకొండ సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు గొల్లపల్లి బాలకృష్ణ, కొప్పాడి సత్యనారాయణ, అడ్డాల గంగరాజు, నేతల సంజీవరావు, రొక్కాల వెంకటేశ్వరరావు, వడ్లమూడి శ్రీను, బద్దే కృష్ణంరాజు, నక్కా ఆనందరావు, గుడాల రామచంద్రరావు, మానుకొండ సూరిబాబు, కొల్లు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



ఆచంట మండలం అయోధ్యలంకలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రిశ్రీరంగనాథరాజు

వృద్ధులు విల‘పింఛెన్’

- పింఛన్ తీసుకునేందుకు లబ్ధిదారుల పాట్లు
- బ్యాంకులకు క్యూ కట్టిన వైనం

పెనుమంట్ర: చంద్రబాబు దుష్ట పన్నాగంతో పింఛన్ కోసం అవ్వాతాతలు నానా కష్టాలు పడుతున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల పింఛన్లను లబ్ధిదారుల అకౌంట్స్‌లో జమ చేసింది. దీంతో పింఛన్ సొమ్ములను విత్ డ్రా చేసుకునేందుకు లబ్ధిదారులు బ్యాంకులకు క్యూ కట్టారు. పెనుమంట్ర మండలంలో ప్రతి నెలా 8,439 మందికి వివిధ రకాల పింఛన్‌లు అందజేస్తున్నారు. వీరికి మొత్తం రూ. 2.40 కోట్లు అందజేయాల్సి ఉండగా ఈ నెల కేవలం 2500 మందికి రూ. 66 లక్షలు పంచాయతీ సిబ్బంది ద్వారా ఇంటింటికి అందజేయగా సుమారు 6వేల పింఛన్‌దారులు సొమ్ము రూ.1.74 కోట్లు బ్యాంకులలో జమ చేయడంతో ఆసొమ్ము తీసుకోవడానికి పింఛన్‌దారులు నానా అవస్థలుపడుతున్నారు. ప్రతి గ్రామంలో పోస్టాఫీస్ ద్వారా కూడా సొమ్ము అందజేసే అవకాశం ఉన్నప్పటికీ గ్రామీణ పోస్టాఫీస్‌ల్లో తగినంత సొమ్ము లేకపోవడంతో కొందరికి మాత్రమే పోస్టాఫీస్‌లో ఖాతాలు ఉండటంతో పూర్తిస్థాయిలో పింఛన్‌దారులకు సొమ్ము అందజేయలేకపోతున్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గంలోని పాలకొల్లు పట్టణంలో 6041, పాలకొల్లు మండలంలో 8680, యలమంచిలి మండలంలో 10,886 మొత్తం 25,607 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో సుమారు 3 వేల వరకూ వికలాంగులు, నడవలేని వృద్ధులు ఉన్నారు. నడవలేని వృద్ధులు తాము బ్యాంకుల వద్దకు వెళ్లలేమని మళ్లీ మాకు కష్టాలు వచ్చాయా అంటూ ఆవేదన వ్యక్తంచేస్తూ గురువారం పింఛన్ సొమ్మను తీసుకున్నారు.



పెనుమంట్ర ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్యాష్ కౌంటర్ వద్ద రద్దీ



ఇండియన్ బ్యాంకులో క్యూలైన్లో వృద్ధుల పాట్లు



ఎస్‌బీఐలో క్యూలైన్లో వేచి ఉన్న వృద్ధులు

గుండెపోటుతో వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి



సత్యనారాయణ(ఫైల్)

పెనుమంట్ర: గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ బీసీసెల్ నాయకుడు చింతపల్లి శివ వెంకట సత్యనారాయణ (52) బుధవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య చింతపల్లి మంగాదేవి పెనుమంట్ర -1 ఎంపీటీసీ సభ్యురాలుగా, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలిగా పనిచేస్తున్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు గురువారం ఉదయం పెనుమంట్ర వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, పలువురు గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యురాలు మంగాదేవిని పరామర్శించారు.

ఉత్సాహంగా మోటర్ సైకిల్ ర్యాలీ



పెదమామిడిపల్లిలో ప్రచార రథంపై నుంచి ఓటర్లకు నమస్కరిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల



మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతీ ఒక్కరూ ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. పాలకొల్లు మండలం వరిధనం, పెదమామిడిపల్లి, దిగమర్రు, కొత్తపేట, సగంచెరువు, గోరింటాడ గ్రామాల్లో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిపి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గుడాల గోపి ప్రచార రథంపై నిలబడి ఓటర్లకు నమస్కరిస్తూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. వరిధనం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. పలు గ్రామాల్లో ముఖ్య కూడళ్లలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యకర్తలకు జై భీమ్ తెలిపారు. సర్పంచ్‌లు యాండ్ర లక్ష్మీకుమారి, రాపాక నగేష్ కరుణాకర్, కవురు భారతి, కడలి నాగమణి, మండెల పావని ఆధ్వర్యంలో గోపికి ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, పార్టీ చింతలపూడి పరిశీలకులు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, ఎంపీటీసీ పెదపాటి వెంకటరత్నం, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకర రావు, గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, జేసీఎస్ కన్వీనర్ రెడ్డిమాసు నాగేంద్ర, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు పాల్గొన్నారు.

ఫ్యాన్ జోరు.. ప్రచార హోరు



పెనుగొండలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఎస్.ఇల్లిందలపర్రులో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి

పెనుగొండ: వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పెనుగొండలో నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ సీపీ నర్సాపురం పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు మద్దతుగా గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోడూరి రామయ్య, తిక్కిరెడ్డి పవన్, లింగోలు భాస్కరరావు, ఆసు నగరి, సూర్యనారాయణ రెడ్డి, నేలపూడి లక్ష్మణరావు, బాబూరావు, సురేష్, గుర్రాల సత్యనారాయణలు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు పూర్తి సహాయ సహకారాలతో గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి అర్హులందరికి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలను అందజేయగలిగామని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఎస్ ఇల్లిందలపర్రు గ్రామంలో గ్రామ అధ్యక్షుడు కొవ్వూరి సూర్యభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ వనుం సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కె భాస్కరరెడ్డి, మాజీ అధ్యక్షుడు కర్రి శంకర శ్రీరామారెడ్డి, ఉపసర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, కొవ్వూరి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. అలాగే నెగ్గిపూడిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సీనియర్ నాయకుడు అల్లం బులిరెడ్డి నాయకత్వంలో సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, ఎంపీటీసీ పెనుగొండ లక్ష్మి, ఉపసర్పంచ్ అల్లం బాలసాయిరెడ్డి పాల్గొన్నారు.